క్లుప్తంగా

పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి నేడే తుది గడువు

జగ్గయ్యపేట: పోస్టల్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 108మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా బుధవారం తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులకు ఓటు వేసేందుకు గురువారం వరకు గడువు ఉందని జగ్గయ్యపేట రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు తెలిపారు.

హోం ఓటింగ్ ద్వారా 65మంది..

హోం ఓటింగ్ ప్రక్రియ ద్వారా 65మంది వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఓటర్ల ఇళ్లకు ఎన్నికల సిబ్బంది వెళ్లి వారికి ఓటువేసే అవకాశం కల్పించారు. పటిష్ట బందోబస్తు నడుమ హోం ఓటింగ్ ప్రక్రియ నడుస్తోందని ఆర్వో వివరించారు.

నందిగామలో హోం ఓటింగ్ పూర్తి



నందిగామ: నియోజకవర్గ పరిధిలో హోం ఓటింగ్ పూర్తయిందని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.రవీంద్రరావు తెలిపారు. నియోజకవర్గంలో 109మంది హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఈప్రక్రియలో మంగళవారం 80మంది ఓటు హక్కును వినియోగించుకోగా, మిగిలిన బుధవారం 28మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ఆర్వో వివరించారు. హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఒకరు మృతి చెందినట్లు ఆర్వో తెలిపారు.

ఇంటింటా ప్రచారం

కంచికచర్ల: వైఎస్సార్‌సీపీ నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) విజయాన్ని కాంక్షిస్తూ గండేపల్లిలోని ఆపార్టీ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచి బొక్కా రవికుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుంటేనే ఆయా పథకాలు లబ్ధిదారులకు నేరుగా ఇంటి వద్దనే అందుతాయన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ప్రచారంలో ఎంపీటీసీ సభ్యులు పిల్లి భాగ్యలక్ష్మి, ఉపసర్పంచి బి.వెంకటసుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరెడ్డి, నాయకులు సంగం దేవరాజు, తలమాల కిషోర్, కె.రంగారావు పాల్గొన్నారు. మండలంలోని పరిటాల, గొట్టుముక్కల, పేరకలపాడు, గనిఆత్కూరు, కొత్తపేట, కునికెనపాడు, మున్నలూరు, పెండ్యాల, మోగులూరు, వేములపల్లి, కీసర, కంచికచర్ల ఎస్.అమరవరం, బత్తినపాడు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఓటేసిన ఉద్యోగులు



నందిగామ: పట్టణంలోని కెవిఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంలో బుధవారం 103మంది ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని నందిగామ రిటర్నింగ్ అధికారి ఎ.రవీంద్రరావు పరిశీలించారు. నందిగామలో ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1760మంది ఓటుహక్కు వినియోగించుకోగా, ఇందులో నియోజకవర్గానికి చెందిన చెందినవారు 1275మంది ఉన్నట్లు ఆర్వో వివరించారు.

ఉదయభాను రోడ్‌షోకు బ్రహ్మరథం



పెనుగంచిప్రోలులో ఉదయభానును గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు



వత్సవాయి రోడ్‌షోలో మాట్లాడుతున్న విప్ సామినేని ఉదయభాను

వత్సవాయి : వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఉదయభాను బుధవారం భీమవరం, వత్సవాయిల్లో నిర్వహించిన రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా భీమవరం గ్రామ శివారు నుంచి తీన్‌మార్ వాయిద్యాలతో ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. యువత మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించగా, మహిళలు హారతులు ఇచ్చి ఉదయభానును ఆశీర్వదించారు. ఈసందర్భంగా బొడ్రాయి సెంటర్‌లో విప్ ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఈరోజుకు కూడా తాను చేసిన ఒక్క మంచిపని చెప్పి ఓట్లు అడిగే పరిస్థితిలో లేరని విమర్శించారు. అనంతరం భీమవరం నుంచి వత్సవాయి చేరుకున్న ఉదయభానుకు ఘనస్వాగతం పలికారు. గ్రామశివారు నుంచి జరిగిన రోడ్ షోకు ప్రజలు పోటెత్తారు. పోలీస్‌స్టేషన్, జిల్లా పరిషత్ సెంటర్ మీదుగా గాంధీపార్కు సెంటర్‌కు రోడ్‌షో నిర్వహించారు. గాంధీపార్కు సెంటర్‌లో జరిగిన సభలో ఉదయభాను మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా తనను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ను గెలిపించాలని ప్రజలను కోరారు. ర్యాలీలో కేడీసీసీ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మార్నెళ్ల అమ్మిరెడ్డి, ఎంపీపీ కొలసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మార్నెళ్ల విజయనరసింహారెడ్డి, సర్పంచులు భూక్యా సీతమ్మ, కారుపాటి మాధురి,



ర్యాలీలో పాల్గొన్న మహిళలు

జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకటరెడ్డి, గుండం రంగారెడ్డి, కార్యదర్శి గాదెల రామారావు, వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు రంగిశెట్టి ముత్తయ్య, కాటేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలి

పెనుగంచిప్రోలు: ఎన్నికల కోడ్‌ను అడ్డుపెట్టుకుని పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా అడ్డుకున్న చంద్రబాబుకు ప్రజలు ఓటుతోనే బుద్ధిచెప్పాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెనుగంచిప్రోలులో బుధవారం రాత్రి ఆయన రోడ్ షో నిర్వహించారు. గ్రామంలోకి ప్రవేశించగానే పూలవర్షంతో, డప్పుమోతలతో ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు గుమ్మడి కాయలతో దిష్టి తీశారు. పార్టీ నాయకులు క్రేన్ సాయంతో భారీ గజమాలను వేసి ఆయనపై అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకు వస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. జగనన్న పాలనలో రూ.14 కోట్లతో తిరుపతమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు మేలు చేకూరాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సి ఉందన్నారు. చంద్రబాబుకు ఎప్పుడూ ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదని, మేనిఫెస్టోను సైతం సొంతగా ప్రకటించే దమ్ము లేదని విమర్శించారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్, ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సర్పంచి వేల్పుల పద్మకుమారి, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి చిన్నా, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, కనగాల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల మాజీ అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి నరసింహారావు, మాజీఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, గ్రామపార్టీ అధ్యక్షుడు కాకాని హరి, ఆలయ మాజీ చైర్మన్ లగడపాటి నాగేశ్వరరావు, ఉపసర్పంచి బాడిశ పాపారావు, నాయకులు పచ్చల శివప్రసాద్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 12 కుటుంబాలు



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్సీ అరుణకుమార్

పెద్దాపురం(వీరులపాడు): దేశచరిత్రలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దాపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బుధవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ మరో నాలుగు రోజులు కష్టపడితే రానున్న ఐదేళ్లు చక్కటి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి నందిగామ ఎమ్మెల్యేగా మొండితోక జగన్‌మోహనరావు, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్ (నాని)లను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు ఓటుహక్కు వినియోగించుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు. అనంతరం వీరులపాడుకు చెందిన 12 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్సీ అరుణకుమార్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి.పార్టీలో చేరిన శీలం నాంచారయ్య, బాలసాని వెంకటేశ్వర్లు, బేరోతు ఏసుబాబు, చిట్టారెడ్డి, నరసింహారావు, చింతపల్లి సురేష్ తదితరులు ఎమ్మెల్సీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, కాపు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్లు బొమ్మిశెట్టి భాస్కరరావు, షేక్ షహనాజ్‌బేగం, నాయకులు నువ్వుల విశ్వనాథం, కన్నమాల సురేష్, నిప్పులపల్లి శాంతమ్మ, ఆవుల మాధవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ అప్రమత్తంగా ఉండాలి : ఆర్వో



మాట్లాడుతున్న ఆర్వో జి.వెంకటేశ్వర్లు

జగ్గయ్యపేట: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని ఫ్లయింగ్, స్టాటికల్స్, వీడియో సర్వేలైన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జగ్గయ్యపేట రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. తన కార్యాలయంలో బుధవారం రాత్రి ఆయన ఫ్లయింగ్, స్టాటికల్స్, వీడియో సర్వేలైన్స్ బృందాల సభ్యులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలింగ్‌కు మరో ఐదురోజులు మాత్రమే ఉందన్నారు. ఆయాపార్టీలు ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించేలా చూడాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం పంపిణీ చేస్తే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. టీమ్‌లు పూర్తిస్థాయిలో పనిలా సహాయ ఎన్నికల వ్యయ పరిశీలన అధికారి పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో ఏఆర్వోలు శేషగిరి, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

300 మద్యం సీసాలు స్వాధీనం

జగ్గయ్యపేట అర్బన్: తెలంగాణ నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ ఆటోను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీసులు బుధవారం పట్టుకుని 300మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. సెబ్ సీఐ ఎస్.మణికంఠరెడ్డి కథనం మేరకు కోదాడ నుంచి షేర్‌మహ్మద్‌పేటకు ఆటోలో అక్రమంగా 300 మద్యం సీసాలను తరలిస్తుండగా, రామచంద్రునిపేట వద్ద ఆటోతోపాటు మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ వివరించారు. సెబ్, బోర్డర్ మొబైల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

వ్యాపారులకు అండగా ఉన్నాం

ఎమ్మెల్సీ అరుణకుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా వ్యాపారులకు అండగా ఉన్నాం తప్పా, వారిని ఇబ్బందిపెట్టిన రోజు లేదని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. పట్టణంలోని వ్యాపారులతో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం రాత్రి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ గత పాలకుల మాదిరిగా వ్యాపారులపై కేసులు పెట్టించటం.. వాటిని వారే పరిష్కరించటం.. మాట వినని వారిపై ఆయాశాఖల అధికారులతో దాడులు చేయించి వేధించడం తమకు చేతకాదన్నారు. ఈ ఐదేళ్లలో వ్యాపారులకు తమ వంతు మంచి చేశామని వివరించారు. ఏ కార్యక్రమం నిర్వహించినా తమ సొంత ఖర్చుతో చేశాం తప్ప గత పాలకుల మాదిరిగా చందాలు వసూలు చేయలేదని గుర్తుచేశారు. వ్యాపారుల సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. నందిగామ ఎమ్మెల్యేగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావును, ఎంపీగా కేశినేని నానిని గెలిపించాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు సూరె రామారావు, నల్లమల్లి మురళి, సముద్రాల మధు, మువ్వల శ్రీను, అనుమోలు సారథి, పరిశ మల్లి, నకిరికంటి నరేష్, కొప్పు మురళి, ప్రముఖవ్యాపారులు మహంకాళి రాంబాబు, పులిపాటి కోటి, కందుకూరి భరణి, కేతేపల్లి సత్యం, సరికొండ రవీంద్ర, చల్లా గాంధీ, మస్తాన్, కోట నరసింహారావు, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

జగన్‌మోహనరావు గెలుపు కోరుతూ ప్రచారం



కంచికచర్ల వసంతకాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్ సతీమణి శశికళ, నాయకులు

కంచికచర్ల: ఐదేళ్లు సమర్థవంతమైన పాలన అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావును మరోసారి గెలిపించాలని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ సతీమణి శశికళ కోరారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ జగన్‌మోహనరావును గెలిపించాలని కోరుతూ కంచికచర్ల పట్టణంలో బుధవారం ఆమె ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన ఆమెను ప్రజలు ఆత్మీయంగా ఆహ్వానించి పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా శశికళ మాట్లాడుతూ సీఎం జగనన్న రాష్ట్రంలో ప్రజారంజక పాలన చేస్తున్నారన్నారు. సీఎం జగనన్న సహకారంతో ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు నందిగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. చంద్రబాబు అబద్ధాలతో ఇస్తున్న సూపర్ సిక్స్ హామీలు నమ్మదగినవి కావని ఓటర్లకు వివరించారు. సీఎం జగనన్న పాలనలో మేలు పొందినవారంతా ఆయనకు ఈ ఎన్నికల్లో అండగా ఉండాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నందిగామ ఎమ్మెల్యేగా డాక్టర్ జగన్‌మోహనరావు, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో సర్పంచి వేల్పుల సునీత, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, ఉప సర్పంచి వేమా సురేష్‌బాబు, సొసైటీ చైర్మన్ కాలువ పెదబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, ఎంపీటీసీ సభ్యులు వేమా రోజారమణి, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

భవిష్యత్‌ను నిర్ణయించేది ఓటు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



కమ్మవారిపాలెంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయ్యాలని కోరుతున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: మనం వేసే ఓటు కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేందుకు మాత్రమే కాదని.. రానున్న మన ఐదేళ్ల భవిష్యత్‌ను నిర్ణయించేదనే విషయాన్ని ఓటర్లంతా గమనించాలని నందిగామ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు కోరారు. మండలంలోని రాఘవాపురం, కమ్మవారిపాలెం, పల్లగిరి, మునగచర్ల, అడవిరావులపాడు, లింగాలపాడు, తక్కెళ్లపాడు గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. డాక్టర్ జగన్‌మోహనరావుకు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ సమర్థులకు ఓటువేసి ఎన్నుకుంటే రాష్ట్రాభివృద్ధితోపాటు అందరికీ మేలు చేకూరుతుందన్నారు. అందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనే నిదర్శమని గుర్తుచేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు తన పాలనలో ఒక్క నిరుపేదకు కూడా సెంటు స్థలం ఇవ్వలేదన్నారు. తమ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో 31లక్షల మందికి ఇళ్లస్థలాలు ఇచ్చిందని వివరించారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతోనే వారి సొంతింటి కల నెరవేర్చామని తెలిపారు.గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తలచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. ఓటర్లంతా ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్ (నాని)ని గెలిపించాలని కోరారు. ఎన్నికల



కమ్మవారిపాలెం ప్రచారంలో గ్రామస్తుల సందడి



పల్లగిరిలో ఓట్లు అభ్యర్థిస్తున్న, జగన్‌మోహనరావు

ప్రచారంలో ఎంపీపీ ఆకుల హనుమంతరావు, జెడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు పెసరమల్లి సురేష్, చాగంటి రవికిరణ్ రెడ్డి, పెంటమాల నిర్మల, సూరా వెంకటనర్సమ్మ, బొల్లినేని పద్మజ, పార్టీ మండల కన్వీనర్ మంచాల చంద్రశేఖర్, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, చిలుకూరి బుచ్చిరెడ్డి, స్టాలిన్, బొల్లినేని శ్రీనివాసరావు, పారుపల్లి హరిబాబు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, సూరా కొండ, ఆకుల కొండ, బుల్లెంకయ్య, శ్రీనివాసరెడ్డి, వీరభద్రయ్య, రాజేంద్ర, జాలాది నిర్మల, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయభాను విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం



జగ్గయ్యపేటలో ప్రచారం చేస్తున్న మున్సిపల్‌చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నాయకులు



ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న సామినేని ఉదయభాను కుటుంబసభ్యులు

జగ్గయ్యపేట అర్బన్: చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా సామినేని ఉదయభానును గెలిపించాలని కోరుతూ స్థానిక 24, 30వ వార్డుల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పాలనలో మేలు జరిగితేనే ఓటువేయండి అంటూ ప్రజలను కోరిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. ఎమ్మెల్యే ఉదయభాను జగ్గయ్యపేట నియోజకవర్గానివందల కోట్లతో అభివృద్ధి చేశారని వివరించారు. ఆయన చేసిన అభివృద్ధే ఆయన్ను గెలిపించనుందని ధీమా వ్యక్తంచేశారు. అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి విజయవాడ ఎంపీగా కేశినేని నాని, జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా ఉదయభానును మరొకసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. మున్సిపల్ కౌన్సిలర్లు సాధుపాటి రాజు, పందుల రోశయ్య, బూత్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

కుటుంబసభ్యుల ప్రచారం..

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కుటుంబసభ్యులు బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఉదయభాను సోదరి చాముండేశ్వరి(బేబి), కుమార్తె పద్మ ప్రియాంక, కోడలు కావ్య, మేనల్లుడు ప్రతీక్(బిన్ను) తదితరులు పట్టణంలోని ఆరో వార్డు, నాగమయ్యబజారు, రామ్‌కో సిమెంట్స్ క్వార్టర్స్ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లువేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు.

ఉదయభాను ప్రచార ర్యాలీకి విశేష స్పందన



పెనుగంచిప్రోలు రోడ్‌షోలో పెద్దసంఖ్యలో పాల్గొన్న మహిళా కార్యకర్తలు



పెనుగంచిప్రోలులో ప్రజలకు అభివాదం చేస్తున్న విప్ ఉదయభాను





పెనుగంచిప్రోలు రోడ్‌షోలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



వత్సవాయిలో ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు